# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 116 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 24 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్

### 4న సమావేశం ఏర్పాటు: కవిత

యాదాద్రిభువనగిరి, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం) జనవరి 4న ఎనమిది జిల్లాల్లోని ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. ట్రిపుల్ ఆర్ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. బీబీ నగర్ లోని ఎయిమ్స్ ను ఆమె సందర్శించారు. అనతంరం కవిత మాట్లాడుతూ.. రైతులను జైలును పంపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆ ప్రభుత్వంలో నేను ఉన్నాను. నాకు తెలియదు కావున నేను రాయగిరి రైతులను క్షమాపణలు కోరుతున్నాను. రాయగిరి రైతులు ఇప్పటికే చాలాసార్లు భూములు ఇచ్చి ఉన్నారు. కావున అలైన్మెం ట్ మార్చాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా.. కేంద్రమంత్రి గడ్కరీని కలుద్దాం అని అన్నారు.

## జోగులాంబ దేవస్థానాన్ని సందర్శించిన

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం)అష్టాదశ శక్తిపీఠాలలో 5వ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించారు.మంగళవారం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ కూడా చేశారు.తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని, అమ్మవారికి విశిష్ట పూజలు అర్పించారు.వేద పండితులు ఆలయ మండపంలో గవర్నర్ కు పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, దేవాదాయ శాఖ కమిషనర్ డా.ఎస్.హరీష్,ఐ.ఏ.ఎస్.జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,ఎస్పీ శ్రీనివాస రావు,అలంపూర్ శాసన సభ్యులు విజయుడు,డి సిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్,గవర్నర్ ఏడీసీ మేజర్ అమన్ కుందూ,గవర్నర్ ఏడీసీ కాంతిలాల్ పటేల్,ఐ.పి.ఎస్, గవర్నర్ సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు,గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, డిఎస్పీ మొగలయ్య, పురావస్తు శాఖ ఇంజనీర్ కిశోర్ కుమార్ రెడ్డి,ఆర్డీవో అలివేలు, ఈ.ఓ దీప్తి,తహసీల్దార్ మంజుల, హార్టికల్చర్ అసిస్టెంట్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలంపాడు గ్రామ ప్రజల త్యాగం వెలకట్టలేనిది





గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం)ర్యాలంపాడు గ్రామ ప్రజల త్యాగం వెలకట్టలేదదని, మీ త్యాగం వల్లే నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగు నీరందించి సస్యశ్యామలం చేశామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి అన్నారు. మంగళవారం ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన పచ్చర్ల వెంకట్రాంరెడ్డితో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గాన్ని గద్వాల ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. అదే విధంగా ధరూర్, బూరెడ్డి పల్లి, ఓబులోంపల్లి సర్పంచ్ డీఅర్ విజయ్, విజయ్ కుమార్, శంకరమ్మలను గద్వాల ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ర్యాలంపాడు గ్రామ సర్పంచ్ పచ్చర్ల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ...ర్యాలంపాడు గ్రామంలో ఎన్నికలు లేకుండా ఎంతో నమ్మకంతో తనపై గురుదరమైన బాధ్యత పెడుతూ ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉ ఒదని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ సందర్భంగా గద్వాక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...ర్యాలంపాడు రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలుఅందించి ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో ఇండ్ల నిర్మాణానికై 256 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామన్నారు. అదేవిధంగా త్వరలో విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు , మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి, చింతల కుంట గ్రామ సర్పంచ్ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సత్యం రెడ్డి, సురేందర్ రెడ్డి, డి.వై రామన్న, భీమ్ రెడ్డి, రంగస్వామి, శ్రీరాములు, నాగన్న, జానార్దన్ రెడ్డి, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు స్పష్టమైన విజన్

# తెలంగాణ రైజింగ్

### అన్ని శాఖలకు సంబంధించి పాలసీ

### క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు

### ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి

### అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం)



ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖ ల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన 250 ప్రయోగాలను ప్రదర్శించారు. సోమ, మంగళ వారాల్లో జరిగిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు రెండు వేల మందికిపైగా విద్యార్థిని, విద్యార్థులు తిలకించారు. దీంతో గత రెండ్రోజులుగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది.ఈ ప్రదర్శనకు జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తరలివచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన సక్సెస్ఫుల్ అయ్యింది. విద్యార్థిని, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి సైంటిస్టులుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని పలువురుఅభిప్రాయపడుతున్నారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్ అవార్డు అందుకుంటున్న ఐ ఐ ఆర్ ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌథియ

## ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌథియా కు రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్

బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సం స్థ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌథియా మంగళవారం న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్ అవార్డు అందుకున్నారు. వరి పరిశోధనలలో బయోటెక్నాలజీ ద్వారా అయన అందిం చిన సేవలు, జీనోమ్ ఎడిటెడ్ ద్వారా అధిక దిగుబడినిచ్చే వరి వంగడమైన కమల రకాన్ని కనుగొనడంతో ఆయనకు విజ్ఞాన్ యువ - శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డును అందజేశారు. వరి లో కమల రకం అధిగ దిగుబడులను ఇవ్వడమే కాకుండ వాతావరణ పరిస్థితులను తట్టుకునే జన్యు సవరణ చేయబడిన వరి రకం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌథియా కు ఐఐఆర్అర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం తో పాటు శాస్త్రవేత్తలు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# వికలాంగుల భూమిపై కన్నేస్తారా?

### న్యాయస్థానాల ఉత్తర్వులు బేఖాతరు..

### అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరి

### మా భూమిలోకి మమ్మల్నే రానివ్వరా?..

### వికలాంగుల కుటుంబం ఆవేదన

### ప్రజా ప్రతినిధుల మౌనం వెనుక మర్మమేమిటి?



కూకట్పల్లి, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం)మాది వికలాంగుల కుటుంబం.. న్యాయస్థానాల నుంచి రక్షణ ఉత్తర్వులు ఉన్నా మా భూమిలోకి మమ్మల్నే రానివ్వడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా కనీసం స్పందించడం లేదు. మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్న కాలనీవాసుల దౌర్జన్యం నుంచి మాకు రక్షణ కల్పించండి అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీనగర్లోని సర్వే నంబర్ 325, 326, 333, 34, 35 పరిధిలో ఉన్న సుమారు 1.20 గుంటల భూమికి సంబంధించి యజమాని మల్లమ్మ సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. తమ స్థలాన్ని ఇప్పటికే కొందరు అక్రమంగా ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, ప్రస్తుతం మిగిలి ఉన్న సుమారు 1500 గజాల ఖాళీ స్థలంలోకి వెళ్తుంటే స్థానికులు అడ్డుకుంటున్నారని వాపోయారు.

కోర్టు ఆదేశాలున్నా.. పట్టించుకోరా?

తమ భూమికి సంబంధించి హైకోర్టుతో పాటు, జిల్లా సివిల్ కోర్టు నుంచి తమకు అనుకూలంగా ఇంజాక్షన్ ఆర్డర్' ఉందని బాధితులు తెలిపారు. ఈ వ్యవహారంలో 22 మందిపై కేసులు కూడా వేశామని పేర్కొన్నారు. స్థలాన్ని సర్వే చేసి చూపించాలని కోర్టు జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించినా.. క్షేత్రస్థాయిలో అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. కోర్టు ఉత్తర్వులను సైతం ఖాతరు చేయని అధికారుల తీరుపై బాధితులు మండిపడుతున్నారు.

తప్పుడు రిజిస్ట్రేషన్లతో కుట్రలు

లక్ష్మీనరసింహస్వామి వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో కొందరు కాలనీవాసులు కుమ్మక్కై తమ భూమిని కాజేయడానికి చూస్తున్నారని మల్లమ్మ ఆరోపించారు. సర్వే నంబర్ 325/ఏ లో ఉన్న తమ భూమిని.. 325/ఈ' పేరుతో పద్మ అనే మహిళ ద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా ప్రతినిధుల చిత్తశుద్ధి ఏది?

గత ఏడాది కాలంగా ఓ వికలాంగుల కుటుంబం తమ న్యాయమైన హక్కు కోసం పోరాడుతుంటే.. స్థానిక ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓట్లు అడిగేటప్పుడు కనిపించే సామాజిక బాధ్యత, వికలాంగులకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు కనిపించడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. సమస్యను దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం, అక్రమార్కులకు వత్తాసు పలికేలా మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనాతా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. తమ భూమిని తమకు అప్పగించాలని, దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ వికలాంగుల కుటుంబం వేడుకుంటోంది.



బోరు పనులను పరిశీలిస్తున్న ఎం సౌజన్య, యు స్వాతి

## బస్తీ సమస్యలకు పరిష్కారంలో మేము సైతం అంటున్న యువకులు వారి కుటుంబ సభ్యులు

బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం): సమస్యకు పరిష్కారం ప్రజా ప్రతినిధుల ద్వారానో..... అధికారుల ద్వారానో జరుగుతుందని బావిస్తు ఊరుకుంటే సరైంది కాదని నిరూపించారు హైదర్ గూడ కు చెందిన ఇద్దరు యువకులు. రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ శ్మశానవాటికలో బోరు లేక సమాధి కార్యక్రమాలు జరిగే సమయంలో ఇబ్బందులు కలుగుతున్నాయని బావించి స్థానిక జర్నలిస్టులు ఎం బాలసుబ్రమణ్యం, యు శ్రీకాంత్ లు ఐదు నెలల క్రితం ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి లో ఓ వినతి పత్రం అందజేశారు. హైదర్ గూడ శ్మశానవాటికలో బోరు వేసి మోటారు బిగించాలని కోరారు. పరిశీలిం చిన అధికారులు మంగళవారం హైదర్ గూడ శ్మశానవాటిక లో బోరు వేశారు. ఈ పనులను బాలసు బ్రమణ్యం, శ్రీకాంత్ ల సతీమణులు ఎం సౌజన్య. యు స్వాతి లు దగ్గరుండి పర్యవేక్షించారు. బోరు సరిగ్గా వేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలందరికి ఉ పయోగపడే నాయకుడు వచ్చి చేస్తే గాని కుదరదు అని బావించే రోజుల్లో ఇద్దరు యువకులు చొరవ తీసుకుని బోరు వేయించడం సంతోషం గా ఉందని పలువురు చెప్పుకున్నారు.



## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని పండగ దుస్తులను పంపిణీ చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్ పల్లి, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో పీస్ టెంపుల్ పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల సతీష్ గౌడ్ క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో ఏసుక్రీస్తు దయవలన అందరూ బాగుండాలని కోరారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పాస్టర్లకు, పాస్టర్ అమ్మలకు 30 మందికి సొంత నిధులతో దుస్తులను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ డేనియల్, ప్రకాష్, సునీల్, పాస్టర్ జాన్ పాల్, శశి, రహిమా, వేణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, సీనియర్ యూత్ అధ్యక్షుడు పాతూరి గోపి, నియోజకవర్గ యస్ సి సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, కె పి హెచ్ బి డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేష్ రాయ్, సతీష్ గుప్తా, సముద్రాల శ్రీకాంత్, పవన్, సందీప్ వర్మ, సత్యనారాయణ రెడ్డి, రవి వర్మ, విశ్వనాథ్, కృష్ణ, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు




## శ్రీ పోచమ్మ అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### నాభిశిల (బొడ్డురాయి) ఘనంగా బోనాలు

### బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్

కూకట్ పల్లి, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బొడ్డురాయి బోనాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకార, కుంకుమ అర్చన, హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం దుర్గా హోమం, సువాసిని పూజ, లలితా సహస్ర నామ పారాయణ, సామూహిక కుంకుమార్చన జరుగుతుందన్న అన్నారు. అనంతరం బొడ్డురాయి, బోనాలు జరిగిన అనంతరం అన్నదానం వితరణ జరిపారు. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్ ప్రజలు భక్తులు అందరు పూజలలో అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని స్థానిక నాయకుడు కంచి మహేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో కంచి స్వామి, కంచి పాండు, మహేష్, కంచి దినేష్, కంచి ప్రశాంత్, మింటు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అత్తాపూర్‌లోని లక్ష్మి రామ్ హరన్ అపార్ట్మెంట్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రాజేంద్రనగర్, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లోని లక్ష్మి రామ్ హరన్ అపార్ట్మెంట్లో మంగళవారం రాత్రి మెర్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో అన్ని మతాలవారు పాల్గొన్నారు.





కళ్యాణ లక్ష్మిషాది ముభారక్ చెక్కుల పంపిణీ చూసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

## కళ్యాణ్ లక్ష్మి చెక్కులతో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ) డిసెంబర్ 23 ( నమస్తే ఉదయం ):- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెప్పులు తోపాటు రాష్ట్ర ప్రభుత్వం తులం బంగారం ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన లబ్ధిదారులకు సంబంధిత అధికారులు కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సందర్భంగా బంగారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఆడబిడ్డలకు కులం బంగారం ఇస్తాను అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులతో పాటు కులం బంగారం ఇచ్చి ఆడబిడ్డల పెళ్లిలకు అండగా నిలవాలని అన్నారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 113 మందికి కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించామన్నారు. చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తాసిల్దార్ పూల్ సింగ్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్ , ప్రభుదాస్ , బండారు శ్రీవాణి వెంకట్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ పేరుతా ఆశావర్కర్లను వేతనంలేకుండా పనిచేపిస్తున్నారు.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 23 ( నమస్తే ఉదయం ):- ఆన్లైన్ పేరుతో ఆశా వర్కర్లకు వేతనం లేని పని చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిఐటియు నాయకులు అన్నారు. మంగళవారం ఆశ వర్కర్లతో ఆన్లైన్ పేరుతో వెట్టి చాకిరి అధికారుల వేధింపులు అరికట్టాలి సీఐటీయూ ఆధ్వర్యంలో అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్లు ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వ అధికారుల నిరంకుశ వైఖరిని నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్లతో ఆన్లైన్ పని పారితోషకం లేని పనులు చేయించకూడదని అన్నారు. టార్గెట్లతో ఆశ వర్కర్లపై పని ఒత్తిడి పెంచడం మానుకోవాలన్నారు. ప్రభుత్వం హామీ మేరకు కనీస వేతనం 18 వేల జీతం చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ,ఆశ వర్కర్లకు నష్టం చేకూర్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తలను దుర్భాషలాడి అవమానించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుగుణ, కోమలత, కవిత, నవనీత, రూప, సంతోష, అనురాధ మొదలగు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



ఉప్పల్ డివిజన్లోని చర్చి కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.

## చర్చి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతా: రజిత పరమేశ్వర్ రెడ్డి..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ డివిజన్ ) డిసెంబర్ 23 ( నమస్తే ఉదయం ):- ఉప్పల్ డివిజన్లోని చర్చి కాలనీలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తానని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం. ఉప్పల్ డివిజన్ లోని చర్చి కాలనీ స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చి కాలనీలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని అన్నారు. డ్రైనేజీ, తాగునీటి సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఆదేశించారు. రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులు రజినీకాంత్ రెడ్డి, డిఈ వెన్నల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్, ఏ ఎమ్ హెచ్ ఓ సాయి తరుణ్ ఇతర డిపార్ట్మెంట్స్ అధికారులతో కలిసి చర్చి కాలనీలో పర్యటించామని అన్నారు. కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కొత్త పైపులైన్లను నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచినీటి సమస్య లో ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కార మార్గం చూపాలని వారు తెలిపారు . ఈ కార్యక్రమం లో చర్చి కాలనీ అధ్యక్షులు జానీ, సుధాకర్, సతీష్, డేవిడ్, ప్రవీణ్ కుమార్, భాస్కర్, వినయ్, కిరణ్, రాజు, రాయన్న ,ఆరోగ్య మేరీ, ఇన్నశమ్మ, సుమలత, మేరీ లుద్ది రెడ్డి, వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సందీప్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్ ఎం ఈ ఎస్ కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి.

## అంతర్గత రోడ్లు భూగర్భ డ్రైనేజీ సమస్యలకు చర్యలు చేపడతా: శాంతి శ్రీనివాసరెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 23 ( నమస్తే ఉదయం ):- అల్వాల్ డివిజన్ పరిధిలోని ఎం ఈ ఎస్ కాలనీలో నెలకొన్న అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఎం ఈ ఎస్ కాలనీ లో పర్యటించారు అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పట్ల కాలనీ వాసులు సమస్యలపై కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోని ఎం ఇ ఎస్ కాలనీ లో నెలకొన్న అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి వాటికి పరిష్కార మార్గం చూపుతానని చెప్పారు. త్వరలోనే అంతర్గత రోడ్ల భూగర్భ డ్రైనేజీ పనులను చేపడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. మౌలిక వసతులు కల్పించి డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా అభివృద్ధి పరచడంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్ దేవ్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయరామారావు, కాలనీ అధ్యక్షులు మధుకర్ మానే, కొండల్ రెడ్డి , అరవింద్ బాబు, శివాజీ మానే, సుకుదేవ్ ,గుప్తా ప్రసాద్, గోపీనాథ్, బాబురావు, స్థానిక నాయకులు అరుణ్ ,సాజిద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ట్రాఫిక్ హోంగార్డు దుర్మరణం



బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం): రోడ్డు ప్రమాదంలో ఓ ట్రాఫిక్ హోంగార్డు దుర్మరణం చెం దాడు. ఈ సంఘటన మంగళవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లర్ నెంబర్ 191 వద్ద చోటుచేసుకుంది. అత్తాపూర్ డీఐ రవి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సీహెచ్ రాజు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి... బహదూర్ పురా హుస్సేనీ ఆలం కు చెందిన అబ్దుల్ సత్తార్ (48) టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ హోంగార్డు గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం 2 గంటలకు డ్యూటీ అయిపోయింది. ఆయన తన ద్విచక్ర వాహనం పై అత్తాపూర్ వైపు నుంచి ఆరాంఘర్ మీదుగా హుస్సేనీ ఆలం బయలుదేరాడు. అతను ఉప్పర్పల్లి పిల్లర్ నెంబర్ 191 వద్దకు రాగానే అనంతపూర్ నుంచి కూరగాయలు తీసుకువచ్చి బోయినపల్లి కూరగాయల మార్కెట్ లో వాటిని దించి తిరిగి అనంతపూర్ వెళుతున్న ఏపీ 39 డబ్ల్యు కె 5175 ను నడుపుతున్న కిరణ్ వేగంగా అబ్దుల్ సత్తార్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో అతను క్రిందపడి పోయాడు. డీసీఎం వెనుకాల టైర్ అబ్దుల్ సత్తార్ పై నుంచి వెళ్లడం తో ఆయన అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు డీసీఎం తో పాటు డ్రైవర్ కిరణ్ ను అరెస్ట్ చేసి అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు అబ్దుల్ సత్తార్ మృతదేహాన్ని పోస్టుమార్ధం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## మాజీ ప్రధాని పీవీ నర్సింహ్మారావు కు నివాళులు



బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం) : మాజీ ప్రధాని పీవీ నర్సింహ్మారావు వర్ధంతి సం దర్భంగా మంగళవారం మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీవీ నర్సింహ్మారావు సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కొం పల్లి జగదీశ్, ఎడ్లకాడి సూర్యం, బాల్ రాజ్ యాదవ్. ఆర్ కుమార్, వెంకటరమణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



నాటిక ప్రదర్శనలో పాల్గొన్న మహిళలు



పాటలు పాడుతున్న చిన్నారులు

## రాజేంద్రనగర్ మన్నా చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ ఈవ్



బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్

బుద్వేల్ , డిసెంబరు 23 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ మన్నా చర్చిలో మంగళవారం సాయంత్రం క్రిస్మస్ ఈవ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ బైబిల్ సందేశాలను అందజేశారు. యేసయ్య నిరంతరం స్తుతించబడే వారన్నారు. దేవుని కుమారుడిగా ఉండి కూడా నశించి పోతున్న మానవాళి పాప ప్రాయచిత్తం కోసం భూలోకానికి ఎత్తించాడన్నారు.

**మహిళల చేత నాటిక ప్రదర్శన :**

యేసయ్య కు ప్రథమ స్థానం ఇవ్వకుండా ఈ లోక స్నేహితులకు ప్రథమ స్థానం ఇస్తే వారు అవసర సమయం లో దూర మౌతారని, యేసయ్య నమ్ముకుని ఆయనకు ప్రార్థన చేస్తే మన ప్రతి అవసరాన్ని తీరుస్తారని అర్థం వచ్చేలా నాటిక ప్రదర్శన చేశారు. చిన్నారుల నృత్యాలు, బైబిల్ కంఠస్థ వాక్యాలు, పాటలతో యేసయ్య ను మహిమ పరిచారు. కార్యక్రమంలో సిస్టర్ సీ హెచ్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు



## తగ్గిన సైబర్ క్రైం నేరాలు... రెట్టింపైన ట్రాఫిక్ ఛాలన్లు

### గత ఏడాదికి సమానంగా 2025 అదేస్థాయిలో నేరాలు వార్షిక నివేదికను ప్రకటించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మోహంతి

శేరిలింగంపల్లి : డిశంబర్ 23 (నమస్తే ఉదయం) సైబరాబాద్ కమిషనరేట్ వార్షిక నేర నివేదికను సీపీ అవినాష్ మోహంతి ప్రకటించారు. గత ఏడాది 381 హత్యలు జరుగగా 2025లో 358 జరిగినట్లు తెలిపారు. నేరం చేసిన నిందితులకు 47 శాతం శిక్ష పడిందని గత ఏడాది కూడా అదేవిధంగా ఉందని వివరించారు. ట్రాఫిక్ నిబంధన అతిక్రమించిన వారి నుండి గత ఏడాది 111కోట్ల 81లక్షల 71వేల 245 రూపాయలు వసూలు చేయాగా ఈ ఏడాది 239 కోట్ల 37 లక్షల రెండు వెల 29 రూపాయలు జరిమానా విధించినట్లు సీపీ వివరించారు. గత ఏడాది 37,689 కేసులు నమోదు కాగా 2025లో 37,243 కేసులు నమోదు అయినట్లు చెప్పారు. 2025లో సైబర్ నేరాలు35 నుండి 40 శాతం తగ్గుదల ఉందని ప్రజలో అవగహన పెంచడం వలనే సాధ్యమైందన్నారు

# కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.మంగళవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు జిల్లా అధికారులు మరియు వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన క్షేత్రమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వికసిత భారత్ జాతీయ స్లోగన్ గా పేర్కొంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాజ్ భవన్ను ప్రజలకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో లోక్ భవన్'గా పేరు మార్చినట్లు గవర్నర్ తెలిపారు. విద్య అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొంటూ, విద్యా రంగంలో గుణాత్మక అభివృద్ధి సాధించి, జిల్లాలో ఉత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో వాటిని ఇంకా మెరుగ్గా నిర్వహించి మరింత ఎక్కువగా రక్తదాన కార్యక్రమాలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. జిల్లా పరిపాలన యంత్రాంగం పనితీరు ప్రశంసనీయంగా ఉందని, భవిష్యత్తులో ఎదురయ్యే కొత్త సవాళ్లకు నూతన పరిష్కారాలు కనుగొని ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేయాలని అధికారులకు సూచించారు.



అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా భౌగోళిక వివరాలు, చరిత్ర, ప్రసిద్ధ ఆలయాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, వివిధ శాఖల సంక్షేమ పథకాల అమలు గురించి గవర్నర్ కు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం గవర్నర్ కు గద్వాల చేనేత పట్టు చీర ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జ్ఞాపికను బహుకరించారు. పలువురు ప్రజాప్రతినిధులతోపాటు వివిధ రంగాల ప్రముఖులు గవర్నర్ కు వినతి పత్రాలు అందజేశారు.అంతకుముందు అలంపూర్ నుంచి కలెక్టరేట్ కు చేరుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా అధికార యంత్రాంగం, పలువురు ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గద్వాల బాల భవన్ చిన్నారులు స్వాగతం పలుకుతూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. ఇక్కడి ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను గవర్నర్ సందర్శించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు. ఇతర కార్యక్రమాల వివరాలను తెలుసుకొని నిర్వాహకులను ప్రశంసించారు. మెప్మా. సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లు పరిశీలించి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి వ్యాపారాల్లో రాణించడం అభినందనీయమన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ లో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం గురించి నిర్వాహకులు గవర్నర్ కు తెలియజేశారు. నషా ముక్త భారత్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన స్టాల్లు పరిశీలించారు. చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మగ్గం, రాట్నం పరిశీలించి చేనేత కార్మికుల పనితీరును ప్రశంసించారు. గద్వాల చీరల ప్రత్యేకత, ఇతర వివరాలను క్షుణ్ణంగా చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఆయా స్టాల్స్ నిర్వాహకులు గవర్నర్ కు గౌరవార్థం వివిధ హస్త కళా వస్తువులను బహుకరించారు. అనంతరం కలెక్టరేట్ గార్డెన్ లో గవర్నర్ మొక్కను నాటారు. చివరగా జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, గవర్నర్కు సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్, గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గవర్నర్కు ఏడీసీ మేజర్ అమన్ కుందూ, ఏడీసీ కాంతిలాల్ పటేల్, సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు, గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో అలివేలు, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఆర్ఎంఎస్ డాక్యుమెంట్ల అప్డేషన్లో ఉత్తమ ప్రతిభ

### జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ సిబ్బందికి రివార్డులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం) పోలీస్ శాఖలో పరిపాలనా వ్యవస్థలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా హెచ్ఆర్ఎంఎస్ (ఎ=మీా) డాక్యుమెంట్లను సకాలంలో, ఖచ్చితంగా అప్డేట్ చేయడంలో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ సిబ్బంది చూపిస్తున్న కృషి ప్రశంసనీయం. డిజిటల్ విధానాల అమలులో ముందుండి పనిచేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించే ఉద్దేశంతో హైదరాబాద్లోని డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన మెగా రివార్డు మేళా కార్యక్రమంలో జిల్లా సిబ్బందికి గుర్తింపు లభించింది.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి ఐటీ సెల్ కోఆర్డినేటర్ సి.ఎస్. రవికుమార్, ఐటీ కోర్ టీం సభ్యురాలు చంద్రిక, అలాగే టెక్ టీం సిబ్బంది సంతోషమ్మ, చంద్రబాబు నాయుడు తమ సమర్థవంతమైన పనితీరుకు గాను ప్రశంస పత్రాలను స్వీకరించారు.హెచ్ఆర్ఎంఎస్ వ్యవస్థలో డాక్యుమెంట్ల అప్డేషన్, డేటా ఖచ్చితత్వం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో వీరి కృషి జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీటి. శ్రీనివాసరావు రివార్డులు పొందిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరచాలని ఆకాంక్షించారు. ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, జిల్లా పోలీస్ విభాగంలో డిజిటల్ పరిపాలనకు మరింత బలాన్ని ఇస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.



## చెరువును శుభ్రం చేస్తున్న మునిసిపల్ సిబ్బంది

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం): జనగామ పట్టణంలోని 2వార్డు లో ఉన్న బతుకమ్మ కుంట చెరువు లో పెరుకపోయిన చెత్త, చెదారం, పిచ్చిచెట్లును మున్సిపాల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రెండో వార్డ్ ఆఫీసర్ రాజు, రోడ్ద కిష్టయ్య ఆధ్వర్యంలోమున్సిపల్ సిబ్బంది బతుకమ్మ కుంట చెరువును సోమవారం శుభ్రం చేశారు. నిత్యం ప్రజలు వాకింగ్ ఆహ్లాదానికి విచ్చేస్తుంటారు, కాబట్టి దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పారిశుద్ధం చేస్తున్నామని సిబ్బందిఅన్నారు.



## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్

గద్వాల టౌన్, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం)విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు పేర్కొన్నారు. గద్వాల ప్రభుత్వ బాలుర ప్రభుత్వ పాఠశాలలో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన , జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలు మంగళవారం ముగిశాయి. ముగింపు సమావేశానికి గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు ముఖ్య అతిథిలుగా హాజరై విద్యార్థులకు అవార్డులు అందించి మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి వైజ్ఞానిక ప్రదర్శన దోహదం చేస్తుందన్నారు. విద్యార్థుల ఉత్సాహం, సృజనాత్మకత, విజ్ఞాన పరంపరకు అద్దం పట్టిందన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించి, తమ శాస్త్రీయ నైపుణ్యాలను ఆవిష్కరించారని అభినందించారు. నిత్య జీవితంలో సైన్స్ అండ్ టెక్నాలజీ వినియోగం రోజురోజుకు పెరుగుతుందని సైన్స్ ను అందిపుచ్చుకున్న దేశాలు ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతున్నాయని తెలియజేశారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీతో సెకండ్లలో మనకు కావాల్సిన సమాచారం వస్తుందని, విద్యార్థులు కూడా చిన్నప్పటినుంచి సైన్స్ పట్ల మొక్క పెంచుకొని నేటి బాలలే రేపటి భావిభారత సైంటిస్టులుగా ఎదగాలని అకాంక్షించారు. సైన్స్ ఫెయిర్ రెండో రోజు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించినట్లు డీఈఓ విజయలక్ష్మి తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో 200 పైగా ఎగ్జిబిట్లు, 58 ఇన్స్పైర్ ఎగ్జిబిట్లు ప్రదర్శించబడాయని, దాదాపు పదివేల మంది విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిభ కనబర్చిన 14 ఎగ్జిబిట్లు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పాపన్న, బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి, వివిధ మండలాల ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## పాత పీఏసిఎస్ పాలకవర్గానికి వీడ్కోలు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 ( నమస్తే ఉదయం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ఎాాజా), డీసీసీబీ, టెస్కాబ్ పాలకవర్గాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పీఏసీఎస్కు పర్సన్ ఇన్ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా ధరూర్ పీఏసీఎస్లో పీఏసిఎస్ చైర్ పర్సన్ మహాదేవమ్మ, డైరెక్టర్లు తమ పదవీకాలం పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. అలాగే పీఏసిఎస్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు సీఈఓ డి. రాజు మాట్లాడుతూ... ధరూర్ పీఏసిఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు, సూపర్మార్కెట్ ఏర్పాటు చేసి దిగ్విజయంగా అభివృద్ధి జరిగిందని, అలాగే నూతన కార్యాలయ భవనం ఏర్పాటు వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు సంస్థ పురోగతికి దోహదపడినట్లు తెలియజేస్తూ, ఇందుకు సహకరించిన పీఏసిఎస్ పాలకవర్గాన్నికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమిష్టి కృషి, అంకితభావం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ప్రశంసించారు.



చిరు ధాన్యాలు పండించే రైతులతో మాట్లాడుతున్న ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి

## చిరుధాన్యాలు పండించే రైతులకు మెళకువలు అందించిన ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి

బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) లో మంగళవారం కిసాన్ సమ్మాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా లో చిరుధాన్యాలు పండించే 250 మంది రైతులు పాల్గొన్నారు. వారికి ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి చిరుధాన్యాలు పండించే విధానం, పండించిన చిరుధాన్యాలకు విలువ ఆధారిత ప్రాసెసింగ్ విధానాలు, మార్కెట్ సౌకర్యాల గురిం చి వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాలకు మంచి ఆదరణ లభిస్తుందని, ఈ నేపధ్యం లో చిరుధాన్యాలను పండించే రైతులు ప్రజలకు మెరుగైన ఉత్పత్తులను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఐఐఎంఆర్ లో చిరుధాన్యాల ప్రాసెసింగ్, చిరుధాన్యాలతో తయారు చేసే అహార పదార్థాల తయారీ, మార్కెటింగ్ సైకర్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లాభం పొందాలన్నారు.

## పనిచేస్తున్న చోట భవనంపై నుంచి పడి ఓ యువకుడు దుర్మరణం



బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం) : తాను పనిచేస్తున్న రెండంతస్థుల భవనంపై నుం చి ప్రమాదవశాత్తు పడి ఓ ఎలక్ట్రీషియన్ దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మంగళవారం గండిపేట్ మండలం హిమాయత్ సాగర్ బస్తీలో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నారు. హిమాయత్ సాగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఓ రెండంతస్థుల భవనం వద్ద దర్గ ఖలీజ్ఖాన్ బసీ కి చెందిన వాజిద్ (32) ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నాడు. ప్రమాదవశాత్తు అతను పనిచేస్తున్న భవనం నుంచి క్రింద పడ్డారు. అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి....

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి ప్రోత్సహం అందిస్తున్నాయి.....

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం): రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మల్లించినప్పుడే రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.రఘునాథపల్లి మండలం నీడిగొండలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ కొత్త రకం విత్తనాలు, వ్యవసాయ పనిమొట్లు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పత్తి సాగు, ఉత్పత్తి పెంచడానికి రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి ప్రతీ సంవత్సరం ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నప్పటికి ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదని అన్నారు.

పత్తిలో అధిక సాంద్రత పాటిస్తే ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉ ంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్న సలహాలను రైతులు పాటించాలని సూచించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.

వ్యవసాయానికి సంబంధించి సబ్సిడీలు బోనస్లు ఉచిత విద్యుత్ రైతు భరోసా వంటి పథకాలతో ఏడాదిలో ఒక ఎకరానికి 20,000 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని అన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులను సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఎక్కువ క్రిమిసంహారక మందులు వాడటం వల్ల భూమి సాంద్రత కోల్పోవడంతో పాటు అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నామని అన్నారు.

రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను కూడా పెంచాలని పాడీ పశువుల ద్వారా అదనపు ఆదాయం సమకూర్తుందని తెలిపారు.

అలాగే సేంద్రియ వ్యవసాయానికి పశువుల పేడ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

ఎరువులు క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలని రైతులను కోరారు.

వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించాలని అప్పుడే వ్యవసాయం క్షేత్రంలోని వాస్తవ పరిస్థితుల పైన అవగాహన కలుగుతుందని సూచించారు.

రైతులు ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి తెలిపారు.

రైతులు ఎక్కువగా మరి పత్తి మొక్కజొన్న వంటి పంటలనే ఎక్కువగా వేస్తున్నారని అలా కాకుండా ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు వంటి పంటలను కూడా పండించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ. సేంద్రియ వ్యవసాయానికి రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులను ప్రోత్సహించాలని అన్నారు.

పత్తి పంటకు వచ్చే తెగుళ్ల నివారణకు సేంద్రీయ పద్ధతులను అనుసరించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

అధిక ఎరువులు క్రిమిసంహారక మందులు వాడటం వలన ఎదురయ్యే ఇబ్బందులను రైతులకు వివరించాలన్నారు.

ప్రధాన పంటలతో పాటు రెండో పండగ రాగులు, సజ్జలు జొన్నలు వంటి చిరుధాన్యాలను పండించాలన్నారు.

అవసరం మేరకు మాత్రమే యూరియాను ఉపయోగించాలని అధికమవుతాదిలో యూరియాను వాడటం వల్ల భూమి సాంద్రత కోల్పోతుందని తెలిపారు.

నానో యూరియాను రైతులు ఉపయోగించాలని సూచించారు.

రైతులు అందరూ అధిక విస్తీర్ణంలో ఒకే పంట పండించడం మాని అన్ని రకాల పంటలు పండించాలన్నారు.

మార్కెట్ కు అనుగుణంగా పంటలు పండించినట్లయితే రైతులకు పండిన పంట అమ్ముకోవడానికి ఇబ్బందులు ఉండవన్నారు.

అధిక సాంద్రత పద్ధతి లో పత్తి పంట సాగుచేయడం వలన అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని... యాసంగి పంట కాలానికి పంట మార్పిడి చేసుకొని ఇతర పంటలు సాగు చేసుకోవాలన్నారు.

రైతులు రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయ మరియు సహజ సాగు విధానంలో పంటలు పండించాలని కోరారు.

రైతులందరూ నూతన సాంకేతిక విధానాన్ని అవలంబించాలని తెలియజేస్తూ ఈ యాసంగి పంట కాలం నుండి యూరియా ఎరువును ఆన్లైన్ యాప్ లో బుక్ చేసుకొని కొనుగోలు చేయాలన్నారు.రైతులందరూ వ్యవసాయ అనుబంధ శాఖల శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు సలహాలు తీసుకొని అధిక దిగుబడులు పొందాలని కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు, పాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి





### తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

సిద్దిపేట (ములుగు), డిసెంబర్ 23(నమస్తే ఉదయం)తెలంగాణ రైతాంగం కూరగాయలు, పాలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాలని, తద్వారా రాష్ట్ర అవసరాలు తీరుస్తూనే, ఎగుమతి అవకాశాలు పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. ములుగు లోని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 11వ ఫౌండేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పండ్లు, కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం తగిన సబ్సిడీలు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విశ్వవిద్యాలయంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి, యువతను ఉద్యాన పంటల సాగు వైపు ఆకర్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం కొత్త విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ద్రాక్ష సాగుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొల్లాపూర్ మామిడి, బాలానగర్ సీతాఫలం పంటలకు విశిష్టతల దృష్ట్యా వీటిపై పరిశోధన ముమ్మరం చేసి ఎగుమతుల ద్వారా రైతులకు ఆదాయం పెంచాలని సూచించారు. మహారాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యాన ప్రాముఖ్య పాలసీలను అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంట సాగులో కీలకమైన విత్తనాలు డ్రిప్పు స్ప్రింక్లర్లు ఇతర వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉద్యాన వర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కూరగాయల సాగు 12 లక్షలకు పైగా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. వర్సిటీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఆధునిక కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలు, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ట ఏఐ-ఎంఎల్, రిమోట్ సెన్సింగ్ లపై త్వరలోనే నూతన పరిశోధనలను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వర్సిటీలో విశేష సేవలందించిన బోధన, బోధనేతర సిబ్బందిని అవార్డులతో సత్కరించారు. వ్యవస్థాపక దినోత్సవం ప్రత్యేక ఉపన్యాసాన్ని డా. ఎస్.డి. శికమణి, మాజీ ఉపకులపతి, డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అందించారు. ఉద్యానంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఆధునిక సాంకేతికతలు ఉద్యాన రంగ ఉత్పాదకతను పెంచడంలో కీలకంగా మారుతున్నాయని తెలిపారు. రైతులతో నిర్వహించిన పరస్పర చర్చలో కూరగాయలు, పండ్ల సాగు విస్తీర్ణం పెంపు, మార్కెట్ ధరలు, మధ్యవర్తుల కమిషన్లు వంటి అంశాలపై రైతులు తమ సమస్యలను వివరించారు. సాగుకు తగిన మద్దతు ధరలు కల్పించాల్సిన అవసరాన్ని రైతులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. జ్ఞాన ప్రకాష్, కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి డాక్టర్ బి. నీరజ ప్రభాకర్, డీన్ ఆఫ్ హార్టికల్చర డాక్టర్. జె. చీనా, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్. డి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం రాజశేఖర్, డాక్టర్ వీరాంజనేయులు, బోర్డు మెంబర్లు డాక్టర్ పి. ప్రశాంత్, డాక్టర్ బి.అనిత కుమార్, బోధన, బోధన సిబ్బంది, విద్యార్థులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



## నగర ప్రజలకు వేసవిలో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

### జలమండలి ఈడి మయాంక్ మిట్టల్

### ఓఅండ్ఎం డివిజన్-17 పరిధిలో జలమండలి ఈడీ పర్యటన

కూకట్ పల్లి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం)నగర ప్రజలకు వేసవిలో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జలమండలి ఈడి మయాంక్ మిట్టల్ తెలిపారు. మంగళవారంజలమండలి ఓ అండ్ ఎం డివిజన్-17(ఆఫీస్ పేట్), మియాపూర్ సెక్షన్ పరిధిలోని మయూరి నగర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ను జలమండలి ఈడి మయాంక్ మిట్టల్ పరిశీలించారు. ఈ సందర్భంగా.. ట్యాంకర్ ఫిల్లింగ్ పాయింట్లు, ప్రస్తుత ట్యాంకర్ డిమాండ్ తో పాటు రాబోయే వేసవి కాలంలో ఉండే డిమాండ్పై అధికారులతో చర్చించి, అవసరమైన సూచనలు జారీ చేశారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్, ట్యాంకర్ నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించిన ఈడీ ప్రజా ఫిర్యాదులు, మెట్రో కస్టమర్ కేర్ కు వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఈడీ అధికారులను ఆదేశించారు. అనంతరం బల్క్ వాటర్ సప్లై కనెక్షన్ కోసం దరఖాస్తు చేసిన మియాపూర్ లోని నాగార్జున ఎన్క్లేవ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీజియంలు కిరణ్ కుమార్, జి ఎం శ్రీనివాస రెడ్డి, డీజీఎం నారాయణ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మైలార్ దేవుపల్లి నూతన సీఐ సత్యనారాయణ ను కలిసిన ప్రముఖ వ్యాపారవేత్త సుదర్శన్ గౌడ్



రాజేంద్రనగర్, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం) మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సుదర్శన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.




క్రిస్మస్ సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు, యాజమాన్యం

## సెయింట్ మేరీస్‌లో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబురాలు

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం): జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో ముందస్తుగా సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ తుమ్మ రమేష్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ నేపథ్యాన్ని వివరించారు. విద్యార్థులు చదుకోవలసిన అవసరాన్ని విద్యార్థుల లక్ష్యాలను చదువును కష్టం తో కాకుండా ఇష్టంగా చదువుకోవాలని చదువుతో ఏదైనా సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ చిన్నారుల ఏసు ప్రార్థనా పాటలు, ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన ఏసు జననం దృశ్య రూపకం ఆంధ్యంతం అలరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైమోన్, పాఠశాల పి.ఆర్.ఓ రంగరాజు ప్రసాద్, జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రమీల, నర్మద, శైలజ, షాలిం, గాంధీ, సంపత్, రమేష్ , అరుణ, కమల, విన్యా , మౌనిక, మరియం , అనూష , నాగరాణి , క్రాంతి పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ఎం బాలసుబ్రమణ్యం జన్మ దినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు, కుటుంబ సభ్యులు



## ఘనంగా టీవీ9 జర్నలిస్ట్ ఎం బాలసుబ్రమణ్యం జన్మ దిన వేడుకలు



బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం) : సీనియర్ జర్నలిస్ట్, హైదర్ గూడ వాస్తవ్యులు ఎం బాలసుబ్రమణ్యం జన్మ దినం సందర్భంగా మంగళవారం ఆయనను స్నేహితులు, కుటుంబ సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. కేక్ కట్ చేయించి సన్మానం చేశారు. బాలసుబ్రమణ్యం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. బాలసుబ్రమణ్యం ను కలసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు ఎం దామోదర్ రెడ్డి, ఎ భీమయ్య, ఎం ప్రేమ్ రాజ్, బి బాబు రావు, వి చందు, గద్దె యాదగిరి, యు శ్రీకాంత్, పవన్ భారతి, బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎస్ విజయ్ కుమార్ లు ఉన్నారు.



సమావేశం లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## మాతృ, శిశు ఆరోగ్య సేవలను బాధ్యత యుతంగా అమలు చేయాలి

### ప్రతీ గర్భిణీ,శిశువు ఆరోగ్యం పట్ల మెడికల్ అధికారులు బాధ్యత యుతంగా ఉండాలి .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో శిశు మాతృ మరణాల పై సమీక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశం లో 2024-25, 2025-26 సంవత్సరాలకు సంబంధించిన శిశు , మాతృ మరణాల కేసులను సమగ్రంగా సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా అవసరమైన సరిదిద్దు చర్యలపై కలెక్టర్ మెడికల్ అధికారులతో సుధీర్ఘ చర్చించ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాతృ, శిశు ఆరోగ్య సేవలను బాధ్యత యుతంగా అమలు చేయాలని, ప్రతీ గర్భిణీ,శిశువు ఆరోగ్యం పట్ల మెడికల్ అధికారులు బాధ్యత యుతంగా ఉండాలని, ఆరోగ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అధిక ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించడం, సంక్లిష్ట కేసులను సమయానికి రిఫర్ చేయడం, గర్భధారణ ముందు, సమయంలో, అనంతర సేవలను మరింత బలోపేతం చేయడం, అలాగే వంద శాతం సంస్థాగత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఔషధాలు, పరికరాలు, 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం ఆశా కార్యకర్తల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రిఫరల్ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచాలని సూచించారు. నివారించగలిగే మాతృ, శిశు మరణాలను అడ్డుకోవడంలో సంబంధిత అధికారులు, సిబ్బంది బాధ్యతవహించాలని, అలాగే తీసుకున్న చర్యలపై క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశాల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికార డాక్టర్ కె. మల్లికార్జున రావు, సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం : ఇన్స్ పెక్టర్ ఎం ముత్తు యాదవ్



బుద్వేల్, డిసెంబరు 23 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఇన్స్ పెక్టర్ ఎం. ముత్తు యాదవ్ అన్నారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం వరకు 1403 ఎస్ఐఆర్ లు నమోదు అయ్యాయన్నారు. ఈ నెలాఖరు వరకు మరో 30 ఎఫ్ఎఆర్లు నమోదు కావచ్చు అని తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించి నేటికి 11 రోజులు అవుతుందని, అన్ని విషయాలపై అవగాహన తెచ్చుకుంటున్నానని, శాంతి భద్రతలను కా పాడటానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 100కు డయల్ కానీ, నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. డిసెంబరు 31 రోజు రాత్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిబంధనలను ఎవరు అతిక్రమించరాదన్నారు.




## రైతుల అవసరాలకు తగిన రుణాలు అందజేయాలి:

### జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్

రంగారెడ్డి జిల్లా ప్రతిని, డిసెంబర్ 23 (నమస్తే ఉదయం) రైతులఅవసరాలకు తగిన రుణాలు అంంచాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ అన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ను ఖరారు చేయడానికి మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు సంబంధించిన జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (ౡఅర్తీఅష్ ౹ావజవశ్రీ ంవఎష్ట్రఅఙ్ఖౌశ్రీ జశీఎఎఙవవ) సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ను రైతుల అవసరాలకు తగిన విధంగా ఉండాలని, గత సంవత్సరం కంటే 25 శాతానికి పెంచాలని, ప్రత్యేకంగా వరి, పత్తి, మొక్కజొన్న మరియు కొన్ని నగదు పంటలకు పెంచాలని సూచించారు. జిల్లా అధికారులందరూ కమిటీకి తమఅభిప్రాయాలను తెలిపారు. రైతులకు ఫైనాన్సింగ్కు సంబంధించిన అన్ని విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో సీఈఓ డీసీబీ భాస్కర సుబ్రహ్మణ్యం, జనరల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, నాబార్డు డిడిఎం, రంగారెడ్డి జిల్లా ౖావీ సుశీల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా, హార్టీకల్చర్ అధికారి సురేష్, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశు సంవర్ధక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు




## నేటి ఆరోగ్య సంరక్షణ ఆసుపత్రి గోడలకే పరిమితం కాకూడదు

హైదరాబాద్, డిసెంబర్ 23(నమస్తే ఉదయం) స్టార్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మన్నం మాట్లాడుతూ... ఆసుపత్రి యొక్క నివారణ ఆరోగ్య సంరక్షణ దృక్పథాన్ని, చికిత్సకు మించి ఆరోగ్య సంరక్షణ సంస్థల యొక్క పెద్ద బాధ్యతను వివరించారు. మీడియాతో డాక్టర్ గోపీచంద్ మన్నం మాట్లాడుతూ, నేటి ఆరోగ్య సంరక్షణ ఆసుపత్రి గోడలకే పరిమితం కాకూడదు. వ్యాధి భారాన్ని తగ్గించడంలో మనం తీవ్రంగా ఉంటే, నివారణ మరియు ముందస్తుగా గుర్తించడం అనేది అనారోగ్యానికి ప్రతిస్పందనగా మాత్రమే కాకుండా, రోజువారీ జీవితంలో భాగం కావాలి అని అన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733